


RNI:APTEL/2023/87729

ప్రశ్నించడం అందరి హక్కు...

# పెన్ సత్తా

PEN SATTA Telugu Daily

అనకాపల్లి | సంపుటి: 2 | సంచిక: 143 | సోమవారం | 21-10-2024 | ఎడిటర్ : చింతమనేని అనిల్ కుమార్ | పేజీలు : 4 | వెల : 3.00




## జిల్లా ఎస్పీ ఎం.దీపిక కు ఆత్మీయ వీడ్కోలు పలికిన జిల్లా పోలీసులు





అనకాపల్లి పెన్ సత్తా అక్టోబర్ 20: అనకాపల్లి జిల్లా పోలీసులు ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ ఎం.దీపిక బదిలీ సందర్భంగా పట్టణం లోని పెంటకోట ఫంక్షన్ హాల్ నందు ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఎస్పీ దీపిక విజయనగరం జిల్లా ఎస్పీ గా పని చేస్తూ సాధారణ బదిలీల్లో భాగంగా తేది.17.07.2024 అనకాపల్లి జిల్లా ఎస్పీ గా పదవీ బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన మూడు నెలలు వ్యవధిలో గంజాయి అక్రమ రవాణా పై దాడులు నిర్వహించడం, గంజాయి కేసుల్లోని తప్పించుకుని తిరుగుతున్న నిందితులను అరెస్టు చేయడం, ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేసి రోడ్డు ప్రమాదాలను నిలువరించారు. శాంతిభద్రతలు పరి రక్షించడంలో అధికారులకు, సిబ్బందికి మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా బదిలీ పై కాకినాడ, 5 వ బెటాలియన్ కు కమాండెంట్ గా వెళుతున్న సందర్భంగా జిల్లా అధికారులు ఎస్పీ ఎం.దీపిక కు, కాకినాడ జిల్లా ఎస్పి విక్రాంత్ పాటిల్ ని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విధులు నిర్వహించడంలో తనకు జిల్లా అధికారులు, సిబ్బంది చక్కని సహాయ సహకారాలు అందించారని వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహన్ రావు, అనకాపల్లి ఇన్చార్జి డీఎస్పీ బి.అప్పారావు, పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ కె.వి.సత్యనారాయణ, నర్సీపట్నం సబ్ డివిజన్ డీఎస్పీ జి.ఆర్.ఆర్.మోహన్, విశాఖ నార్త్ జోన్ ఏసిపి ఎస్.అప్పలరాజు, ఏ.ఆర్ డీఎస్పీ పి.నాగేశ్వరరావు, ఏ.ఓ ఎ.రామ్ కుమార్, జిల్లా ఇన్స్పెక్టర్ లు, ఎస్సైలు, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.





## పల్లెల అభివృద్ధే లక్ష్యంగా పల్లె పండుగ కార్యక్రమం

### -పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్



అచ్యుతాపురం పెన్ సత్తా అక్టోబర్ 20: మండలం లోని రామన్నపాలెం గ్రామంలో సీసీ రోడ్లకు శంకుస్థాపన కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో కూటమి నాయకులు, ప్రభుత్వ అధికారులతో కలిసి పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్, మాధవ్ ముఖ్య అతిధిగా పాల్గొని పలు అభివృద్ధి కార్యమాలకు శంకుస్థాపనలు చేసి, శిలాపలకాలను ప్రారంబించారు. సీఎం రమేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సారద్యంలో రాష్ట్ర ప్రభుత్వం పల్లెల అభివృద్ధి కి ప్రాధాన్యత ఇచ్చారు అన్నారు. అందులో భాగంగా పల్లె పండుగ పేరుతో పల్లెల్లో ప్రధమంగా రోడ్లు, డ్రైనేజి కాలువ పనులు చేపట్టడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో జరిగే పల్లె పండుగ కార్యమాల్లో గ్రామానికి అవసరం వున్న అభివృద్ధి కార్యమాలు చేపట్టడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.






# పల్లె పండుగ వారోత్సవాలలో సీఎం రమేష్

మాడుగుల పెన్ సత్తా అక్టోబర్ 20: నియోజకవర్గం లోని దేవరపల్లి లో పల్లె పండుగ పంచాయతీ వారోత్సవలలో భాగంగా శంకుస్థాపన కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్న పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సీ.ఎం రమేష్ మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో మాడుగుల నియోజకవర్గం ఎటువంటి అభివృద్ధి లేకుండా వెనకబడి ఉండి పోయింది అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల ఆధ్వర్యంలో రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధి కోసం నిధిని కేటాయించి చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయడం సంతోషంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో మాడుగుల నియోజకవర్గంలో ఎస్సీ జెడ్ ఏర్పాటు చేయడానికి అన్ని రకాలుగా కృషి చేయడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో గ్రామాల్లో మంచినీటి శుద్ధి ప్లాంట్లను ఏర్పాటు చేయడానికి ఎంపీ నిధులు కానీ, సిఎస్ఆర్ కార్యక్రమంలో కానీ ఏర్పాటు చేయడానికి తాను సహకరిస్తానని ఎంపీ తెలియజేశారు. రాబోయే రోజుల్లో కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ప్రకటించిన అన్ని పథకాలు ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.








# పల్లె పండుగ - ప్రగతికి అండగా






అనకాపల్లి పెన్ సత్తా అక్టోబర్ 20: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు పల్లె పండుగ - ప్రగతికి అండగా కార్యక్రమంలో భాగంగా శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆధ్వర్యంలో పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం కశింకోట మండలం లోని చిన్నయ్యపాలెం గ్రామంలో, చేరకం గ్రామంల్లో పలు అభివృద్ధి పనులు(సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, సీసీ డ్రెయిన్లు) ప్రారంభ కార్యక్రమంలో బాగంగా పూజ కార్యక్రమంలో కొణతాల రామకృష్ణ, ఏపీ యు ఎఫ్ ఐ డి సి చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ పాల్గొన్నారు. అనంతరం కొణతాల రామకృష్ణ స్థానికులతో మాట్లాడుతూ ప్రతి ఇంటికి మంచి నీటి కొలాయిలు అందిస్తాము అని, దీనికి గాను ప్రభుత్వం నుంచి 52 లక్షలు రూపాయిలు నిధులు మంజూరి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీయే నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పల్లె పండుగ కార్యక్రమం

అనకాపల్లి పెన్ సత్తా అక్టోబర్ 20: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల ఆధ్వర్యంలో గ్రామాల అభివృద్ధి కోసం నిర్వహిస్తున్న పల్లె పండుగ కార్యక్రమంలో శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆదివారం అనకాపల్లి మండలం వెంకుపాలెం గ్రామంలో, సంపత్ పురం గ్రామంలో పలు అభివృద్ధి పనులకు(సీసీ రోడ్లు, బీటీ రోడ్లు మరియు సీసీ డ్రెయిన్లు) పూజ కార్యక్రమంలు, శంకుస్థాపనలు నిర్వహించారు. కొణతాల రామకృష్ణ అనంతరం స్థానికుల కోరిక మేరకు శిధిలావస్థకు చేరుకున్న గ్రామ సచివాలయాన్ని స్థానికులు కోరిక మేరకు పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మన ఎన్డీయే నాయకులు, గ్రామ ప్రజలు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.








# పేదవాడి పునాదులు కూల్చడం అన్యాయం

**- కరణం ధర్మశ్రీ**



చోడవరం పెన్ సత్తా అక్టోబర్20: స్థానిక చీడికాడ రోడ్డులో బీఈడీ కళాశాల సమీపంలో నర్సయ్యపేట లేఅవుట్ లో ఒక పేదవాడి లేఔట్ పునాదులు రెవెన్యూ అధికారులు జెసిబితో కూల్చడం అన్యాయమని వాళ్లకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామని చోడవరం మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అన్నారు. ఆదివారం ఆయన నర్సయ్యపేట లేఔట్ లో ఇటీవల కూల్చిన పునాదులను పరిశీలించి అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎలిశెట్టి పద్మ అనే మహిళకు ఎల్పిసి ఉన్నా ఒక టిడిపి నాయకుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆమె ఇంటి పునాదులు జెసిబి తో కూల్చివేశారని ఇది చాలా దారుమని ఆరోపించారు. చోడవరంలో ఇటువంటి సంస్కృతి కొత్తగా రావడం చాలా బాధాకరంగా ఉందన్నారు. ఇటీవల పంచాయతి అధికారులు ఒక ఇంటిని కూల్చి వేయగా ఇప్పుడు రెవెన్యూ అధికారులు పునాదులు కూల్చేసారని ఇది చాలా దారుణమని, ఎవరైనా ఫిర్యాదు చేస్తే కనీసం దాని పూర్వాపరాలు పూర్తిగా పరిశీలించి నిర్ణయం తీసుకుంటే బాగుండేదని రాజకీయ కక్షతో చేసిన పనిగా ఉందని, ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయమని కోరుతామని అవసరమైతే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్తామని, సంబంధిత అధికారులు ఆ బాధితులకు న్యాయం చేయకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఇటీవల చోడవరంలో పేదవాడి పొట్ట కొట్టడం ఎక్కువగా జరుగుతుందని, పేదల జోలికి వస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏడువాక సత్యారావు, జడ్పిటిసి సభ్యులు మారిశెట్టి విజయ శ్రీకాంత్, ఎంపీపీ గాడి కాసులమ్మ, మండల వైసిపి అధ్యక్షులు డివిఆర్ (దొడ్డి వెంకట్), గాంధీగ్రామం సర్పంచ్ గాడి అప్పారావు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ పల్లా నర్సింగరావు, బెన్నవోలు సర్పంచ్ మూడెడ్ల శంకర్రావు, లక్ష్మీపురం గ్రామ సర్పంచ్ సిరిసోల్ల భవాని ఆది గణపతి నాయుడు, సింహాద్రిపురం రాజు, ఆ బాధిత కుటుంబీకులు పాల్గొన్నారు.

# నూతన ప్రార్థన మందిర నిర్మాణ శంకుస్థాపనలో చింతమనేని

దెందులూరు పెన్ సత్తా అక్టోబర్ 20: పెదవేగి మండలం విజయిరాయి గ్రామం లోని ఆర్ సి ఎం చర్చ్ ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రార్థన మందిర భవనానికి ఆదివారం ఉదయం జరిగిన శంఖుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పాల్గొని కార్యక్రమ శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతన, దైవ ప్రార్థన మనిషికి మానసిక ప్రశాంతతను అందచేస్తాయని అన్నారు. ప్రకృతి వైపరీత్యాల వంటివి కలిగినప్పుడు ప్రజలకు నిత్యావసరాలు వంటివి అందించి సహాయం చేయటం, అలాగే గ్రామీణ ప్రాంతాల్లో పిల్లలకు విద్యను చేరువ చేయటం సహా అనేక అంశాల్లో ఆర్ సి ఎం సంస్థ తమ సేవలు అందిస్తున్నారని, ఈ సందర్భంగా ఆర్ సి ఎం సంఘ పెద్దలను, సభ్యులను, మత గురువులను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ సంతురాజ ఎస్వీడీ, ఫాదర్ బాల, ఫాదర్ బాబు జార్జ్, ఫాదర్ బెన్ని ఎస్వీడి సహా పలువురు మత గురువులు, కూటమి నాయకులు మత విశ్వాసులు పాల్గొన్నారు.









# పల్లె ప్రగతి దేశ ప్రగతి కోణతాల

అనకాపల్లి పెన్ సత్తా అక్టోబర్ 20: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు పల్లె పండుగ - ప్రగతికి అండగా కార్యక్రమంలో భాగంగా శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, చోడవరం శాసనసభ్యయలు కేఎస్ఎన్ రాజు, ఏపీ యూఎఫ్ ఐడిసి చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ ముఖ్య అతిదులుగా పాల్గొన్నారు. ఆదివారం కశింకోట మండలం ఈ.చౌడవాడ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు (సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, సీసీ డ్రెయిన్లు) పూజ కార్యక్రమం నిర్వహించి శంకుస్థాపన చేశారు. అనంతరం కొణతాల రామకృష్ణ స్థానికులతో మాట్లాడుతూ ప్రతి ఇంటికి మంచి నీటి కొలాయిలు అందిస్తాము అని దీనికి గాను ప్రభుత్వం నుంచి 17 లక్షలు రూపాయిలు నిధులు మంజూరి, సీ సీ రోడ్ కోసం 12 లక్షలు రూపాయిల మంజూరి చేయడం జరిగింది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, గ్రామ ప్రజలు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# రైల్వేను విచ్ఛిన్నం చేసేందుకు కేంద్రం కుట్ర

## - కార్పొరేట్లకు రైల్వేను కట్టబెట్టేందుకే యోచన - నేషనల్ కో ఆర్డినేషన్ కమిటీ ఆఫ్ రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నేతలు




విశాఖపట్నం: భారతీయ రైల్వేని విచ్ఛిన్నం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతోందని నేషనల్ కో-ఆర్డినేషన్ కమిటీ ఆఫ్ రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు ఉమామహేశ్వర రావు, రమేష్‌బాబు తెలిపారు. విశాఖలో నేషనల్ కో ఆర్డినేషన్ కమిటీ ఆఫ్ రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇండియన్ రైల్వేలో భద్రతా చర్యలు పాటించడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ప్రజల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయన్నారు. 2023–24లో 40 రైల్వే ప్రమాదాలు జరిగి 313 మంది ప్రయాణికులు, నలుగురు రైల్వే ఉద్యోగులు మరణించగా.. వేలాది మంది ప్ర యాణికులు గాయాలపాలయ్యారని తెలిపారు. రైల్వే లో 3 లక్షలకు పైగా ఖాళీలున్నాయని, ప్రధానంగా సేఫ్టీ విభాగంలో పనిచేస్తున్న ఎక్కువగా ఖాళీలున్నా యని పేర్కొన్నారు. వందేభారత్ ట్రైన్లంటూ ప్రచారం తప్పా.. ప్రయాణికుల భద్రతపైన, సౌకర్యాలపైన ఎటువంటి శ్రద్ధ లేదన్నారు. రైల్వేలోని విభాగాలను ముక్కలుగా చేసి దేశీ, స్వదేశీ కార్పొరేట్లకు రైల్వేని కట్టబెట్టే యోచనలో కేంద్రం ఉందని విమర్శించారు. మరో పక్క ప్రజలకు అందుబాటులో ఉన్న సాధారణ బోగీలు తగ్గించి రిజర్వేషన్ల పేరిట ఆదాయాలు పెంచుకునే మార్గాలను అన్వేషిస్తున్నారన్నారు. వయో వృద్ధులు, ఇతరులకు ఇచ్చే రాయితీలపై కోతలు పెడుతున్నారని, నేషనల్ మోనిటైజేషన్ పైప్‌లైన్ పేరిట రైల్వే స్టేషన్లు ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పి యూజర్ చార్జీలు పేరిట ప్రయాణికులపై విపరీతమైన భారాలు మోపుతున్నారన్నారు. రైల్వేలో దేశ వ్యాప్తంగా సుమారు 5 లక్షల మంది కాంట్రాక్టు కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతున్నారన్నారు. టెక్నాలజీపై ఉద్యోగులకు సరైన శిక్షణ ఇవ్వడం లేదన్నారు. డిసెంబర్ 20న ఢిల్లీలో రైల్వే రక్షణ, ప్రజల భద్రత, పర్మినెంట్, కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై కన్వెన్షన్ నిర్వహిస్తున్నామని, ఈ సదస్సులో కార్యాచరణ రూపొందిస్తామన్నారు. జాతీయ కోశాధికారి ఎం సాయిబాబు, వీవీఎల్ నరసింహులు, బి మధు, శ్రీహరి ఆచార్య, హైజాక్ ఖలీల్, సిటూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కేఎస్‌వీ కుమార్, బి.జగర్, ఒ.అప్పారావు పాల్గొన్నారు.

# మన్యం కాఫీ ఖ్యాతి మరింత పెంపునకు కృషి



చింతపల్లి: మన్యం కాఫీకి అంతర్జాతీయంగా మంచి గుర్తింపు ఉందని దీన్ని గిరిజన సహకార సంస్థ ద్వారా మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు కృషి చేస్తున్నామని, ఇందుకు గిరిజన రైతులంతా సహకరించాలని జీసీసీ ఎండీ కల్పనాకుమారి పేర్కొన్నారు. ఆమె ఐటీడీఏ పీవో అభిషేక్‌తో కలసి చింతపల్లిలో జీసీసీ, ఐటీడీఏ కాఫీ విభాగం అధికారులు, సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈఏడాది కాఫీకి జీసీసీ ద్వారా మంచి గిట్టుబాటు ధరలను ప్రకటించామన్నారు. కిలో పార్చ్‌మెంటు ధర రూ.285 , చెర్రీ ధర కిలో రూ.150 రొబస్టా కిలో రూ.80గా నిర్ధారించినట్టు చెప్పారు. ఈఏడాది రెండు వేల మెట్రిక్ టన్నుల కాఫీని జీసీసీ ద్వారా గిరిజన రైతులనుంచి సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. రైతులు నాణ్యతపై కూడా దృష్టి పెట్టేలా వారికి అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. కాఫీ బోర్డు, ఐటీడీఏ ద్వారా రైతులకు అవసరమైన యంత్రాలు, పరికరాలను రాయితీపై సరఫరా చేస్తున్నట్టు పీవో అభిషేక్ వెల్లడించారు. అనంతరం ఎండీ, ఐటీడీఏ పీవోతో కలసి చింతపల్లిలోని మ్యాక్స్ ఆధ్వర్యంలో నెలకొల్పిన కాఫీ పల్పింగ్ యూనిట్‌ను పరిశీలించారు. రైతుల కాఫీ తోటలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ కాఫీ విభాగం ఏడీ ఏడీ అశోక్, జీసీసీ డీఎంలు దేవరాజ్, సింహాచలం, జీసీసీ బ్రాంచి మేనేజర్లు మురళీకృష్ణ, విజయ్‌కుమార్, శ్రీనివాస్, మ్యాక్స్ అధ్యక్షుడు సెగ్గె కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

# భూసార పరిరక్షణతో రైతులకు మేలు



పాడేరు: జీవ వైవిధ్యంతో భూసార పరిరక్షణ సాధ్యమని, తద్వారా గిరిజన రైతులకు ఎంతో మేలు జరుగుతుందని కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ అన్నారు. కలెక్టరేట్‌లో వాసన్, రేయి ఫారెస్ట్ ఎలియన్స్, రైతు సాధికార సంస్థల ఆధ్వర్యంలో జీవ వైవిధ్య సుస్థిర వ్యవసాయం, భూవనరుల యాజమాన్య పద్ధతులపై వ్యవసాయం, అనుబంధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి క్షీణతకు సంబంధించిన సమస్యలు, సవాళ్లను అధిగమించాలని సూచించారు. సూక్ష్మ ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని, ఆర్‌వోఎఫ్‌ఆర్ భూముల్లో డ్వామా ఆధ్వర్యంలో ల్యాండ్ స్కేపింగ్ పనులు నిర్వహించాలన్నారు. జిల్లాలో రూ.800కోట్ల వ్యవసాయ రుణాలు పంపిణీ చేస్తున్నామని, రైతులంతా ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. పంటల సాగు సమగ్ర సమాచారం నమోదుకు సచివాలయ సిబ్బందితో కమిటీలు వేయాలని, నీటి సంరక్షణ పనులకు ఇద్దరు రిసోర్స్ పర్సన్లను నియమించాలని సూచించారు. సబల్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో చేపడుతున్న భూసార పరిరక్షణ,ల్యాండ్ స్కేపింగ్ పనులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. ఈ కార్యక్రమానికి వర్చువల్ విధానంలో పాడేరు, రంపచోడవరం ఐటీడీఏ పీవోలు వి.అభిషేక్, కె.సింహాచలం పాల్గొన్నారు. జిల్లా వ్యవసాయాధికారి నందు, డీఆర్‌డీఏ పీడీ మురళీ, డ్వామా పీడీ శివయ్య, నాబార్డు డీడీ ఎం.చక్రధర్, రైతు సాధికార సంస్థ డీపీఎం భాస్కరరావు, వాసన్, రెయిన్ ఫారెస్ట్ ఎలయన్స్ ప్రతినిధులు వినూత్న, సౌమిత్ర, అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్ సన్ని పాల్గొన్నారు.

# భూగర్భ జలాల కలుషితం వల్లే డయేరియా



చీపురుపల్లి: జిల్లా యంత్రాంగం సకాలంలో తీసుకున్న చర్యల ఫలితంగా కొద్దిరోజుల్లోనే డయేరియా వ్యాధి అదుపులోకి వచ్చిందని కలెక్టర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అన్నారు. వ్యాధి బయటపడిన వెంటనే గ్రామస్తులకు అందుబాటులో ఉంటుందన్న ఉద్దేశంతో గ్రామంలోనే యుద్ధప్రాతిపదికన వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి, చికిత్స ప్రారంభించామని చెప్పారు. రెండు పూటలా పారిశుద్ధ్య పనులను నిర్వహిస్తున్నామని, ప్రతి 20 ఇళ్లకు ఒక ఏఎన్ఎంను నియమించి, మూడు పూటలా ఇంటింటికీ వెళ్లి ప్రజల ఆరోగ్యం గురించి ఆరా తీస్తున్నామని చెప్పారు. గ్రామంలో భూగర్భ జలాలు కేవలం 15 అడుగుల లోతులోనే ఉన్నాయని, ఈ జలాలు కలుషితం కావడం వల్లే డయేరియా ప్రబలిందని నిర్ధారణకు వచ్చామని చెప్పారు. గ్రామంలోని బోరు బావుల నీటివాడకాన్ని నిలిపివేశామని, సూపర్ క్లోరినేషన్ చేశామని వివరించారు. చీపురుపల్లి వద్ద ఉన్న నాగావళి నీటి పథకం నుంచి తాగునీటిని సరఫరా చేస్తున్నట్టు వెల్లడించారు. డయేరియా పూర్తిగా అదుపులోకి వచ్చేవరకు వైద్యశిబిరం కొనసాగిస్తామన్నారు. ముందుజాగ్రత్త చర్యగా గుర్ల పరిసరాల్లోని 15 గ్రామాల్లో వైద్యశిబిరాలు ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు.

# ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

## దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్







దుగ్గిరాల పెన్ సత్తా అక్టోబర్ 20: క్యాంపు కార్యాలయంలో పలువురు కూటమి, నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు, సిబ్బంది దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలు అందించి శాలువాలతో సత్కరించారు. ఆదివారం ఈ సందర్భంగా నియోజకవర్గం లోని పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ దృష్టికి తీసుకురాగా వాటిని సత్వరమే పరిష్కరించాలని ఎమ్మెల్యే ప్రభాకర్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.







# తాతయ్యబాబును కలిసిన హౌసింగ్ పీడీ శ్రీనివాసరావు



చోడవరం పెన్ సత్తా అక్టోబర్20: రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్యబాబును విశాఖ హౌసింగ్ పిడి ఆళ్ల శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్యబాబుకు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ పదవి రావడంతో హౌసింగ్ పీడీ ఆళ్ల శ్రీనివాసరావు తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు, బిసి సెల్ నాయకులు పూతి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా లక్ష్మీ గణపతి హెూమం



చోడవరం పెన్ సత్తా అక్టోబర్20: స్థానిక స్వయంభూ శ్రీవిఘ్నేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం చవితి సందర్భంగా శ్రీలక్ష్మీ గణపతి హెూమం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచిలి చలపతి స్వయంభూ గణనాథుని విశేషంగా అలంకరించి పాలాభిషేకం పంచామృత అభిషేకం సహస్రనామార్చన ప్రత్యేక పూజలు జరిపి హెూమశాలలో ప్రధాన అర్చకులు కొడమంచిలి చలపతి శ్రీలక్ష్మీ గణపతి హెూమం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారీగా భక్తులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణా అధికార కూటమి పార్టీ నాయకుల చీకటి దందా

కొనసీమ పెన్ సత్తా అక్టోబర్ 20: ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం ఇసుక ఉచితంగా ఇస్తామని ఎన్నికల హామీ ఇచ్చినప్పటికీ అధికార కూటమి పార్టీ నాయకులు సామాన్య ప్రజలకు ఉచిత ఇసుక అందకుండా రాత్రికి రాత్రి అక్రమ రవాణాకు మార్గం తెరిచారు. ఐ. పోలవరం మండలం ఎదురులంక పాత రేవు లో గత మూడు రోజులుగా గుట్టు చప్పుడుగా రాత్రి చీకటి సమయంలో అధికార కూటమి నాయకులు యదేచ్ఛగా తరలించుకు పోతున్నారు. ఇసుక రీచ్లు ఎదురులంకలో అధికారింగా ఇవ్వనప్పటికీ అధికార పార్టీ ఐ. పోలవరం రెవిన్యూ అధికారులను, స్థానిక పోలీసులను తమ చెప్పు చేతల్లో ఉంచుకుని అక్రమ ఇసుక రవాణా సాగించడం పట్ల సామాన్య ప్రజలు రాష్ట్ర ప్రభుత్వ వైఖరి పై ప్రజలు తీవ్రంగా విమర్శలు చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం పేదలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఇసుక సంపన్నులకే పరిమితం అవుతుందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక రెవిన్యూ అధికారులకు ఇసుక విషయమై సమాచారం ఇచ్చినప్పటికీ రెవెన్యూ శాఖ అధికారులు తెలియదు అంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సామాన్య ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి కట్టుబడి ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో ఇసుక సామాన్య ప్రజలకు అందని ద్రాక్ష అయిందని ప్రజలు వాపోతున్నారు. సామాన్య ప్రజలు ఇసుక అక్రమ రవాణా పై స్థానిక రెవిన్యూ అధికారులతో పాటు, పోలీస్ శాఖ కూడా స్పందించడం లేదని తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఇప్పటి కైనా కూటమి ప్రభుత్వం ఉచిత ఇసుకను ప్రజలకు అందుబాటులకు తేవాలని సర్వత్రా విజ్ఞప్తి చేస్తున్నారు.

# స్వచ్ఛతా హీ సేవలో న్యాయమూర్తులు



చోడవరం: అన్యాయాన్ని తుడిచేసి న్యాయానికి పెద్ద పీట వేసే న్యాయమూర్తులు చీపురు పట్టారు. స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో పాల్గొన్నారు. చోడవరంలో 9వ అదనపు జిల్లా న్యాయమూర్తి కె.రత్నకుమార్, అనకాపల్లిలో పదో అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీవిద్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి. న్యాయమూర్తులు మాట్లాడుతూ.. మన ఇంటిని ఏ రీతిలో శుభ్రంగా ఉంచుకుంటామో అదే రీతిలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పనిచేసే కార్యాలయాల్లో చెత్తా చెదారం పేరుకుపోకుండా చూడాలని సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు బి.సూర్యకళ, ధర్మా రావు, రమేష్, విజయలక్ష్మి, చోడవరం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కాండ్రేగుల డేవిడ్ పాల్గొన్నారు.

# వరి సాగు విస్తీర్ణం పెరిగింది



అనకాపల్లి: ఈ ఏడాది జిల్లాలో ఖరీఫ్ సాగు సకాలంలో కురిసిన వర్షాలు, వాతావరణం పరిస్థితుల కారణంగా సాగు బాగుందని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం ఏడీఆర్ సీహెచ్.ముకుందరావు అన్నారు. స్థానిక ఆర్ఏఆర్ఎస్ కార్యాలయంలో టి అండ్ వి సమావేశం శాస్త్రవేత్తలు, వ్యవసాయశాఖ అధికారులు సమావేశం జరిగింది. జిల్లాలోని అనుకూల వాతావరణ పరిస్థితుల వల్ల వరి సాగు 105 శాతం పెరిగిందని, అపరాలు 75 శాతం, చిరుధాన్యాలు 67 శాతం నమోదయ్యాయని తెలిపారు. ఈ ఏడాది జూన్ నుంచి నేటి వరకూ 11శాతం అధిక వర్షపాతం నమోదైందన్నారు. జిల్లాలో అధిక విస్తీర్ణం వరి సాగును రైతులు చేపట్టినట్టు చెప్పారు. జిల్లా వ్యవసాయశాఖ అధికారి మోహనరావు మాట్లాడుతూ సెప్టెంబర్, అక్టోబర్ మాసాల్లో జిల్లాలో కురిసిన వర్షాల వల్ల రాబోయే రబీ సీజన్లో అపరాలు, నువ్వులు వంటి పంటల సాగుకు అనుకూలంగా ఉందన్నారు. విశాఖ జిల్లా వ్యవసాయశాఖ అధికారి కె.అప్పలస్వామి మాట్లాడుతూ వరిలో ప్రధానంగా పొడతెగులు, ఆకుముడత పురుగు పై రైతులు దృష్టిపెట్టాలని, వరిలో దోమ కనిపిస్తుందని, పొలం పిలుస్తుంది కార్యక్రమాల ద్వారా ప్రధాన పంటల్లో చీడ పీడల నివారణపై రైతులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు కె.వి.రమణమూర్తి, పి.శ్రీదేవి, డి.ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

# ఇంజినీరింగ్‌లో ప్రతిభే కొలమానం



మాకవరపాలెం: ఇంజినీరింగ్ విద్యలో ప్రతిభే కొలమానమని విజయనగరం జేఎన్‌టీయూ రిజిస్ట్రార్ జయసుమ అన్నారు. తామరం అవంతి ఇంజినీరింగ్ కళాశాలలో నూతన విద్యార్థులతో ఇండక్షన్ మీట్ నిర్వహించారు. ముందుగా అవంతి విద్యా సంస్థల చైర్మన్ ఎం.శ్రీనివాసరావుతో కలసి జ్యోతిప్రజ్వలన చేశారు. అనంతరం జయసుమ మాట్లాడుతూ వినూత్న సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకుంటూ ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. ఇంజినీరింగ్ డిగ్రీతోపాటు ఏదైనా కొత్త విషయాన్ని నేర్చుకునేందుకు విద్యార్థులు శ్రమించాలన్నారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లోనూ పురుషులతో పోటీపడుతున్నారన్నారు. మన విజ్ఞానం వ్యక్తిగత అభివృద్ధికి కాకుండా దేశానికి ఉపయోగపడే విధంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరికీ వ్యక్తిత్వం ముఖ్యమని, అది కోల్పోతే సంపాదించుకోలేమని స్వామి వివేకానంద మాటలను గుర్తు చేశారు. విశాఖ ఎన్ఎస్‌టీఎల్ డైరెక్టర్ అబ్రహం వర్గేశ్ మాట్లాడుతూ ఇంజినీరింగ్ అంటే ఒక డిగ్రీ కాదని, ఇంజినీరింగ్ విజ్ఞానం మన దేశ సాంకేతికతలోని అభివృద్ధిని చూసిస్తుందన్నారు. ప్రతి విద్యార్థి వినూత్న ఆలోచనలతో ముందుకు సాగాలన్నారు. విశాఖ 13వ ఆంధ్రా బెటాలియన్ కల్నల్ నీరజ్ కుమార్ మాట్లాడుతూ ఆత్మ విశ్వాసం, మనల్ని మనం నియంత్రించు కోవడంపై ఆధారపడి ఉంటుందన్నారు. జిన్తే టెక్నాలజీస్ మానవవనరుల అధికారి సురేష్‌కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ మోహన్‌రావు ప్రసంగించారు. ర్యాగింగ్‌కు పాల్పడడం వల్ల కలిగే ఇబ్బందులను విద్యార్థులకు వివరించారు. అనంతరం 16 మంది ఎన్‌సీసీ క్యాడెడ్స్‌కు ధ్రువపత్రాలు అందజేశారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు అతిథులు జ్ఞాపికలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 2 వేల మంది విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# వన్‌ధన్ వికాస కేంద్రాల బలోపేతానికి కృషి

రంపచోడవరం: ఏజెన్సీలోని వన్‌ధన్ వికాస కేంద్రాల బలోపేతానికి కృషి చేస్తామని రంపచోడవరం ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం తెలిపారు. పీవో తన చాంబర్‌లో జీసీసీ, వెలుగు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీలోని మహిళా సంఘాల సభ్యులు వన్‌ధన్ వికాస కేంద్రాల ద్వారా అభివృద్ధి చెందేలా ఎప్పకప్పుడు ప్రణాళికలు తయారు చేయాలని ఆదేశించారు. వెయ్యి మంది సభ్యులను గుర్తించి శిక్షణ ఇచ్చి ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకుంటామన్నారు. వచ్చే సీజన్‌లో పసుపు, చింతపండు, చీపుర్లు, జీడిమామిడి పిక్కలు, జాఫ్రా తదితర అటవీ ఉత్పత్తులు కొనుగోలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు.



సమావేశంలో జీసీసీ డీఎం జి. పార్వతీశ్వరరావు, డీపీఎం అపర్ణ పాల్గొన్నారు.

# ఆధునిక వ్యవసాయంతో అధిక లాభాలు



నక్కపల్లి: వ్యవసాయానికి ఆధునికత జోడించడం ద్వారా తక్కువ ఖర్చుతో అధిక లాభాలు సాధించవచ్చని కలెక్టర్ విజయ్ కృష్ణన్ అన్నారు. ఆమె హోం మంత్రి వంగలపూడి అనితతో కలిసి 'పొలం పిలుస్తోంది' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డ్రోన్ ద్వారా తెగుళ్ల నివారణ కోసం పురుగుల మందు పిచికారీ చేసే విధానాన్ని మండల వ్యవసాయాధికారి ఉమాప్రసాద్ కలెక్టర్, మంత్రులకు వివరించారు. ఒక ఎకరానికి 7 నిమిషాల్లో పురుగు మందులు పిచికారీ చేయవచ్చని తెలియజేశారు. ఎకరానికి రూ.400 ఖర్చవుతుందన్నారు. వేగవంతం, సులభతరం, మెరుగైన ఉత్పాదకత, అధిక రాబడితోపాటు సరైన మోతాదుల వలన మందు ద్రావణం వృథా కాదన్నారు. మంత్రి, కలెక్టర్‌లు మాట్లాడుతూ ఆధునిక వ్యవసాయ పద్ధతులపై రైతులు అవగాహన పెంచుకోవాలన్నారు. కోరమండల్ ఫెర్టిలైజర్స్ సీనియర్ మేనేజర్ పృథ్వి, ఆర్డీవో రమణ, వైస్ ఎంపీపీ ఈశ్వరరావు, సర్పంచ్ చంద్రరావు, వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాలల ఆకస్మిక తనిఖీ



నాతవరం: నర్సీపట్నం సీనియర్ సివిల్ జడ్జి పటాన్ సియాజ్‌ఖాన్ సుడిగాలి పర్యటన చేశారు. మండలంలో తాండవ గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల, చమ్మచింత బాలుర వసతి గృహం, రామన్నపాలెంలో గిరిజన ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. నాతవరం ఎస్సీ బాలుర బాలికలు, బీసీ బాలుర వసతి గృహాలను తనిఖీ చేశారు. తాండవ ఆశ్రమ బాలికల హాస్టల్లో విద్యార్థినులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఉపాధ్యాయుల బోధనపై ఆరా తీశారు. కొందరు విద్యార్థులకు ఆయా పాఠ్యాంశాలపై ప్రశ్నలు అడిగారు. తాండవ రామన్నపాలెం గిరిజన హాస్టల్ సముదాయాలను స్వయంగా పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెడుతున్నారా లేదా , ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చే కాస్మటిక్ సామాగ్రి తదితర వస్తువులు సక్రమంగా అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం జడ్జి పటాన్ సియాజ్‌ఖాన్ మాట్లాడుతూ హైకోర్టు నుంచి వచ్చిన అదేశాల ప్రకారం హాస్టళ్లలో తనిఖీలు జరిపామన్నారు.




"PEN SATTA" Telugu Daily Printed, Published and owned by CHINTAMANENI ANILKUMAR, D.NO.1-1, RAJULA ILLA PAKKANA,VENKATAPURAM, THANAM POST, MUNAGAPAKA MANDAL, ANAKAPALLI, VISAKHAPATNAM, ANDHRAPRADESH-531021. Published at D.NO.1-1, RAJULA ILLA PAKKANA,VENKATAPURAM, THANAM POST, MUNAGAPAKA MANDAL, ANAKAPALLI, VISAKHAPATNAM, ANDHRAPRADESH-531021. and Printed at Chaitanya Vaaradhi Printers, Do.No.2-99, Bharinikam, Paravada, Anakapalli, Visakhapatnam-531 021. Editor : CHINTAMANENI ANILKUMAR, D.NO.1-1, RAJULA ILLA PAKKANA,VENKATAPURAM, THANAM POST, MUNAGAPAKA MANDAL, ANAKAPALLI, VISAKHAPATNAM, ANDHRAPRADESH-531021. Cell : 98853 15759, RNI.NO.APTEL/2023/87729, E-mail:anilchintamaneni@gmail.com